www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -126 బుధవారం17 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మానవీయ కోణంలో నిర్ణయాలు

## జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో.



- ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
- రూపొందించాలన్న రేవంత్
- గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే వైద్యుల
- పారితోషికం పెంచాలన్న సీఎం
- హాస్పిటల్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ
- తీసుకురావాలని సూచన
- పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ
- ఉంటుందన్న రేవంత్
- కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్ కార్డు
- నిబంధన అని వెల్లడి



## సుప్రీంకోర్టుకు ఇద్దరు జడ్జిల నియామకం

- జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్ మహదేవన్‌ల నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర
- ప్రకటించిన కేంద్ర న్యాయశాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్
- మణిపూర్ నుంచి సుప్రీంకోర్ట్ జడ్జిగా పదోన్నతి పొందిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించిన జస్టిస్ కోటీశ్వర్ సింగ్

2లో.

## నిలకడగా కవిత ఆరోగ్యం



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. వైద్యుల సూచన మేరకు అధికారులు ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసి తీసుకువెళ్లారు. డిశ్చార్జ్ అయ్యాక ఆమెను నేరుగా తీహార్ జైలుకు తీసుకువెళ్లారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవిత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. మంగళవారం నాడు నీరసంతో కళ్ళు తిరిగి పడిపోవడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. కవిత రెండు గంటల పాటు ఆసుపత్రిలో ఉన్నారు. మనీలాండరింగ్ ఆరోపణలపై కవితను మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత ఏప్రిల్ 11న సీబీఐ అధికారులు ఆమెను జైల్లోనే అదుపులోకి తీసుకున్నారు. కవిత నాలుగు నెలలుగా జైల్లో ఉన్నారు.

# కెసిఆర్ కు కాస్త ఊరట

- విద్యుత్ ఒప్పందాలపై వేసిన కమిషన్ ను రద్దు చేయాలని కేసీఆర్ పిటిషన్
- కమిషన్ విచారణ కొనసాగించాలన్న సుప్రీంకోర్టు
- కమిషన్ ఛైర్మన్ నరసింహారెడ్డిని మార్చాలని ఆదేశం



**హైదరాబాద్ జూలై 16,** ప్రజావినికిడి,: ఛత్తీస్ గఢ్ విద్యుత్ కొనుగోళ్లు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణాలపై కాంగ్రెస్ సర్కారు నియమించిన నర్సింహారెడ్డి కమిషన్ ను నిలుపుదల చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వేసిన పిటిషన్ ను మంగళవారం సుప్రీం కోర్టు డిస్మిస్ చేసింది. దీనిపై ఇరు వర్గాల వాదనల విన్న త్రిసభ్య ధర్మాసనం కొన్ని కీలక ఆదేశాలను జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతన్న జ్యుడీషియల్ విచారణ కమిటీ అనకుండా దానిని ఎంక్వైరీ కమిషన్ గామాత్రమే వ్యవహరించాలని సూచించింది. ఇక తక్షణం ఆ కమిషన్ ఛైర్మన్ పోస్ట్ నుంచి నర్సింహా రెడ్డి తొలగించి వేరొకరిని నియమించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్పందించి సోమవారం లోగా కొత్త ఛైర్మన్ ను నియమిస్తామని,అందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థించారు **మిగతాది 2లో...**


## రుణమాఫీ నిబంధనలు రైతులకు ఉరితాడు

: ఈటల రాజేందర్

కేసీఆర్ కు విశ్వసనీయత లేదు.. ఏమైనా చేయొచ్చని రేవంత్

భావిస్తున్నారుఅడ్డదారులు తొక్కి కాంగ్రెస్ గెలిచిందన్న ఈటల

రుణమాఫీకి, రేషన్ కార్డుకు లింక్ పెట్టడం దారుణమని వ్యాఖ్య



2లో.

# పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోండి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బీఆర్ఎస్ నేతల బృందం ఫిర్యాదు
- సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ కు చదివి వినిపించామని వెల్లడి
- పార్టీ ఫిరాయించేవారిపై వేటు వేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉందన్న కేటీఆర్



**హైదరాబాద్ జూలై 16,** ప్రజావినికిడి,: నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు, పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బీఆర్ఎస్ నేతల బృందం ఫిర్యాదు చేసింది. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ తరపున గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని... ఫిరాయింపులపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్పీకర్ దృష్టికి తీసుకొచ్చామని చెప్పారు. పార్టీ ఫిరాయింపులపై వచ్చిన ఫిర్యాదులపై 3 నెలల్లో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అసెంబ్లీ స్పీకర్ కు చదివి వినిపించానని చెప్పారు. **మిగతాది 2లో...**



2లో.

# మాటకు కట్టుబడతా

## రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా

# న్యాయవిచారణ ఎదుర్కోకుండా అడ్డుకునే పయత్నాలు : మధుయాష్కీ



**హైదరాబాద్ జూలై 16,** ప్రజావినికిడి,: విద్యుత్ కొనుగోళ్ల విషయంలో అక్రమాలు జరిగాయని, కానీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ న్యాయవిచారణ ఎదుర్కోకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కీ అన్నారు. మంగళవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... విద్యుత్ కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణను చేపడుతోందన్నారు.విద్యుత్ ఒప్పందాలపై సుప్రీంకోర్టు విచారణ వ్యవస్థను రద్దు చేయలేదని, విచారణ చేసే జడ్జిని మాత్రమే మార్చమని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. టెక్నికల్ గ్రౌండ్స్ పైనే మార్చాలని న్యాయస్థానం చెప్పినట్లు తెలిపారు. అసలు పక్క రాష్ట్రం నుంచి విద్యుత్‌ను ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో, విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగిందన్నారు. అక్రమంగా దోచుకున్న సొమ్మును కక్కిస్తామన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# మానవీయ కోణంలో నిర్ణయాలు

**హైదరాబాద్ జూలై 16,** ప్రజావినికిడి,: పారదర్శకంగా ప్రజాహిత పాలనను అందించటమే తమ ప్రభుత్వం ఎంచుకున్న మొదటి ప్రాధాన్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు.

సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సదస్సును ప్రారంభించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభోపన్యాసం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల కార్యదర్శులు, అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ%ఔ% తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లా కలెక్టర్లతో ఇది రెండో సమావేశమని, ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని సీఎం గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వానికి వారధులు.. సారధులు మీరేనన్నారు. ఇటీవలే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సమర్థులైన యువ కలెక్టర్లను నియమించామని, రాజకీయ ఒత్తిళ్లు, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలెక్టర్ల బదిలీలు చేపట్టామన్నారు.

ఐఏఎస్ అధికారుల కెరీర్ లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని సీఎం అన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పనిచేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను చివరి లబ్ధిదారుల వరకు చేరవేసే కీలక బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కలెక్టర్లు ఏ జిల్లాలో పనిచేసినా.. అక్కడి జిల్లా ప్రజల మదిలో చెరగని ముద్ర వేయాలని, తాము పనిచేసే ప్రాంత ప్రజలందరి అభిమానాన్ని అందుకునేలా పని చేయాలని సీఎం అన్నారు. ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం టీచర్లకు ప్రమోషన్లతో పాటు బదిలీలు చేసిందని, కొన్నిచోట్ల టీచర్లు బదిలీపై వెళుతుంటే విద్యార్థులు సొంత కుటుంబసభ్యుడిలా స్పందించారు. వాళ్లకు అడ్డుపడి కన్నీళ్లు పెట్టుకున్న సంఘటనలు మీడియాలో చూసినట్లు సీఎం చెప్పారు. జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితీరు ఉండాలని అభిప్రాయపడ్డారు. అక్కడి ప్రజలు కలెక్టర్ ను బదిలీ చేయకుండా అడ్డుకునేంత అనుబంధాన్నిసంపాదించుకోవాలని ఉదాహరణగా చెప్పారు.

వివిధ రాష్ట్రాల నుంచి వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారులు తెలంగాణలో పని చేస్తున్నారని, విధి నిర్వహణలో భాగంగా ఇక్కడి భాష నేర్చుకుంటే సరిపోదని, భాషతో పాటు తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యం కావాలని సీఎం కలెక్టర్లకు సూచించారు. తెలంగాణను తమ సొంత రాష్ట్రంగా భావించి పని చేయాలని, ఇక్కడి ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

ఒక శంకరన్, ఒక శ్రీధరన్ లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా ఐఏఎస్లు పని చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని.. కేవలం ఏసీ గదులకే పరిమితమైతే ఎలాంటి సంతృప్తి ఉండదన్నారు. తాము చేపట్టే ప్రతి పని.. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు తెలిసేలా ఉండాలన్నారు.

జిల్లా కలెక్టర్లు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రుల ద్వారా ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి పేద విద్యార్థిపై ప్రభుత్వం ప్రతినెలా రూ.85వేలు ఖర్చు పెడుతుందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంతో పాటు పిల్లల భవిష్యత్తును నిర్దేశించే విద్యా వ్యవస్థను సమర్థంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. అందుకే ప్రభుత్వ స్కూళ్లు, ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజలతో మాట్లాడాలని, అక్కడికక్కడ పరిష్కారమయ్యే చిన్న చిన్న పనులను వెంటనే పరిష్కరించాలని సీఎం కలెక్టర్లకు సూచించారు.

గతంలో పది పెద్ద జిల్లాలుండేవి.. అప్పుడు పది మంది కలెక్టర్లే ఈ రాష్ట్రాన్ని అద్భుతంగా నడిపించారు. అప్పటితో పోలిస్తే ఇప్పుడు జిల్లాల పరిధి, జనాభా తగ్గిపోయింది. అప్పటితో పోలిస్తే కలెక్టర్ల అధికారాలు, బాధ్యతల్లో తేడా ఏమీ లేదు. అప్పుడు పది మంది చేసిన పనిని ఇప్పుడు 33 మంది కలెక్టర్లు కలిసికట్టుగా ఎందుకు చేయలేరు..? ఎవరికి వారుగా మీ ఆలోచనలు, మీ పనితీరును సమర్థతను చాటుకోవాలి. ఇది ప్రజా ప్రభుత్వం. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలతో ప్రజలకు విశ్వాసం కల్పించే బాధ్యత మీదే%ఔ% అని సీఎం కలెక్టర్లకు మార్గదర్శనం చేశారు.

కలెక్టరేట్లలో ప్రతివారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో సమస్యలు పరిష్కారమైతే, హైదరాబాద్ లో ప్రజాభవన్ కు వచ్చే అర్జీల సంఖ్య తగ్గిపోతుందని, అదే మీ పనితీరుకు అద్దం పడుతుందని సీఎం అన్నారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు.

ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనేది ప్రభుత్వ ధ్యేయమని సీఎం పునరుద్ఘాటించారు.

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహ జ్యోతి, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పథకాలకు అర్హులెవరికైనా ఈ పథకం వర్తించకపోతే.. తమ ఆధార్, రేషన్ కార్డు, లేదా గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్తు సర్వీసు నెంబర్లు సరిచేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు పని చేసేలా చూడాలని, అవసరమైతే ప్రజావాణి జరిగే రోజున కలెక్టరేట్లలోనూ సేవాకేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటివరకు గృహజ్యోతికి 5.89 లక్షల మంది, అయిదు వందలకు గ్యాస్ సిలిండర్ పథకానికి 3.32 లక్షల మంది సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వివరించారు.


పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి మార్చి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇప్పటికే ధరణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించిందని, కొత్తగా 1,15,308 దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వివరించారు. ధరణిలో దరఖాస్తులను తిరస్కరిస్తే అధికారులు తిరస్కరణకు కారణాన్నికూడా తప్పకుండా నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు 15లోగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని గడువు నిర్ణయించారు.

మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సీఎం ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 64 లక్షల మంది సభ్యులున్నారని, కోటి మందిని సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీరిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం ప్రకటించారు. అయిదేండ్లలో రూ. లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు, చేపట్టే వ్యాపారాలకు తమ వినూత్న ఆలోచనలు కూడా జోడించాలని కలెక్టర్లకు సూచించారు. ఆర్టీసీలో కొత్తగా అవసరమయ్యే అద్దె బస్సులు కూడా మహిళా సంఘాలకు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు, చెర్వులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీఎం కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అవసరమైతే జియో ట్యాగింగ్ లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేసి.. ప్రభుత్వ భూములపై నిఘా ఉంచాలని సీఎం సూచించారు.

రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని ఆదేశించారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సేవలందించే ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందని, అధ్యయనం చేసి అందుకు సంబందించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులకు సూచించారు. రూరల్ ఏరియాలో పనిచేసే డాక్టర్లకు పారితోషికం అందించి ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్ కు ఒక సీరియల్ నెంబర్ ఉండాలని, గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రుల నిర్వహణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం చెప్పారు. స్థానికంగా స్వచ్ఛంద సంస్థల సహకారం, పరిశ్రమల నుంచి సీఎస్ఆర్ నిధులు తీసుకోవాలని, వ్యాపార వాణిజ్యవేత్తల భాగస్వామ్యం తీసుకొని వాటి నిర్వహణ మెరుగు పరిచే విధానాన్ని అవలంబించాలని సూచించారు. అనుభవజ్ఞులైన స్పెషాలిటీ డాక్టర్లను ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతల నుంచి తప్పించి వైద్య సేవలకు వినియోగించుకోవాలని, మిగతా డాక్టర్లకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు

## సుప్రీంకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం



**హైదరాబాద్ జూలై 16,** ప్రజావినికిడి,: సుప్రీంకోర్టుకు కొత్త జడ్జిలుగా జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్ మహదేవన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ విషయాన్ని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల మేరకు కొత్త న్యాయమూర్తులను నియమించామని, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన అనంతరం నియమించామని పేర్కొన్నారు.

కాగా వీరిద్దరికీ పదోన్నత కల్పిస్తూ ఇదివరకే సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. దీనికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్తగా చేరిన ఇద్దరు జడ్జిలతో కలుపుకొని సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి సహా మొత్తం జడ్జిల సంఖ్య 34కు చేరింది.

### మణిపూర్ నుంచి తొలి సుప్రీం జడ్జి

ప్రస్తుతం జమ్మూ కశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ మణిపూర్ నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. మణిపూర్ మొదటి అడ్వకేట్ జనరల్ ఎన్ ఇబోటోంబి సింగ్ కుమారుడే జస్టిస్ కోటీశ్వర్ సింగ్. ఢిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని కిరోరి మాల్ కాలేజ్ అండ్ క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రం చదివారు. 1986లో న్యాయవాదిగా కెరియర్ మొదలుపెట్టారు. జడ్జిగా పదోన్నత పొందడానికి ముందు మణిపూర్ అడ్వకేట్ జనరల్‌గా కూడా విధులు నిర్వర్తించారు. గౌహతి హైకోర్టు, మణిపూర్ హైకోర్టులలో పనిచేశారు.

### 9 వేలకుపైగా కేసులు వాదించిన జస్టిస్ మహదేవన్

ఇక జస్టిస్ మహదేవన్ విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. చెన్నైలో జన్మించిన ఆయన మద్రాసు లా కాలేజీలో చదువుకున్నారు. న్యాయవాదిగా 9,000లకు పైగా కేసులు వాదించారు. తమిళనాడు ప్రభుత్వానికి అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా(పన్నులు), మద్రాసు హైకోర్టులో భారత ప్రభుత్వానికి అడిషనల్ సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, సీనియర్ ప్యానెల్ న్యాయవాదిగా కూడా పనిచేశారు. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా ఆయనకు ప్రమోషన్ వచ్చింది.

## కెసిఆర్ కు కాస్త ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఇదే సమయంలో విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు జస్టిస్ నరసింహా రెడ్డి ప్రకటించారు. ఆయన రాజీనామా లేఖను పీని సుప్రీం కోర్టుకు న్యాయవాదులు అందించారు.

ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు స్పందిస్తూ ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే కొత్త జడ్జి నేతృత్వంలో కమిషన్ విచారణ కొనసాగించొచ్చని అభిప్రాయపడింది. వచ్చే సోమవారం లోపు కమిషన్‌కు నూతన చైర్మన్‌ను నియమిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ధర్మాసనానికి తెలిపింది. సోమవారం లోపు కోర్టుకు కొత్త చైర్మన్ పేరును వెల్లడిస్తామని అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు విన్నవించారు. దీనిపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదేశించారు. అలాగే కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ముగిస్తున్నట్లు సీజేఐ ప్రకటించారు.

## పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ న్యాయ్ పత్ర అంటూ మేనిఫెస్టో విడుదల చేసిందని... పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తామని అందులో స్పష్టంగా పేర్కొందని కేటీఆర్ తెలిపారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే ఆ పార్టీ కొట్లాడుతోందని... కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ రూ. 50 కోట్లకు కొంటోందని సీఎం సిద్ధరామయ్య ఆరోపిస్తున్నారని చెప్పారు. గోవాలో పార్టీ అభ్యర్థులకు బీఫామ్ ఇచ్చే సందర్భంగా వారితో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ మారబోమని ప్రమాణం చేయించారని గుర్తు చేశారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని స్పీకర్ ను కోరామని చెప్పారు.

## రుణమాఫీ నిబంధనలు రైతులకు ఉరితాడు : ఈటల రాజేందర్

అడ్డదారులు తొక్కి, ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని... ఇప్పుడు రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు ఉండాలనే నిబంధన పెట్టారని విమర్శించారు. రైతు రుణమాఫీకి 6 పేజీల నిబంధనలు పెట్టారని మండిపడ్డారు. రుణమాఫీ నిబంధనలు రైతులకు ఉరితాడుగా మారాయని చెప్పారు. రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకుని 7 నెలలైనా ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ విశ్వసనీయత లేని నాయకుడని.. అందుకే ఆయనకు ప్రజలు బొంద పెట్టారని అన్నారు. కేసీఆర్ ను ఓడించాలని కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని చెప్పారు.

## మాటకు కట్టుబడతా

### రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా



**హైదరాబాద్ జూలై 16,** ప్రజావినికిడి,: రైతుల రుణ మాఫీ విషయంలో తాను మాటకు కట్టుబడి ఉంటానని, ముందు పేర్కొన్నట్లుగా రైతన్నలకు రుణ మాఫీ చేసినట్లయితే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తేల్చి చెప్పారు మాజీ మంత్రి హారీశ్ రావు. నేడు ఆయన హైదరాబాద్ లో విలేఖరులతో మాట్లాడుతూ, ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతు రుణ మాఫీ మార్గదర్శకాలలో రేషన్ కార్డుల ఉన్న వారికే రుణమాఫీ చేస్తామనడం సబబు కాదన్నారు. రైతు లందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, అలాంటప్పుడు రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పాస్ బుక్‌లను ప్రామాణికంగా తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. గతంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. మాటలకు, చేతలకు ఈ ప్రభుత్వానికి పొంతన లేదని%ఔ% రుణమాఫీ చేయకపోతే తాము రైతుల తరపున ఆందోళన చేస్తామని, అసెంబ్లీ సమావేశాల్లో నిలదీస్తామని హెచ్చరించారు.



# రవీంద్ర భారతి పాఠశాల ఐ.ఎస్.సదన్. ప్రమాణ స్వీకార వేడుకలు..

ప్రజావినికిడి,(హైదరాబాద్): విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఐ.ఎస్.సదన్ రవీంద్ర భారతి పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి కొత్తగా విద్యార్థులు అంతా కలసి ఎన్నుకున్న నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన చార్మినార్ జనల్ ఆడిషినల్ ట్రాఫిక్ ఇన్ చార్జ్ ఎస్. లక్ష్మణ్,విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రధానం చేసి,ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి.కె.పరియళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గోన్నారు.

# శ్రీ చైతన్య వన మహోత్సవము..

ప్రజావినికిడి,(కొత్తపేట):శ్రీ చైతన్య కొత్తపేట శాఖ లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ ప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులలో సామాజిక స్పృహ కలిగించే విధంగా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామును రూపొందించారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దిల్ సుఖ్ నగర్ జోన్ ఏ.జి.యం సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.హరిత భారత్ అంశం పై విద్యార్థులకు వ్యాస రచన,చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులను ప్రశంసా పత్రాలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్ రెడ్డి, కో- ఆర్డినేటర్ జితేందర్ డీన్ నరేశ్ సి -బ్యాచ్ ఇంచార్జ్ సుధాకర్, ప్రైమరీ ఇంచార్జ్ భాగ్యలక్ష్మి ,ఏ ఓ గుణశేఖర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



# జగద్గిరిగుట్ట లెనిన్ నగర్ లో 9.5 కిలో ల గంజాయి చాక్లెట్లు పట్టివేత...

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్నగర్ కిరాణం షాప్ లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న సునీత దేవి గోస్వామి అనే మహిళను అదుపులోకి తీసుకున్న బాలానగర్ ఎస్ఓటి పోలీసులు, 9.5 కిలోల గంజాయి చాక్లెట్లుస్వాధీనం.దకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న జగద్గిరిగుట్ట పోలీసులు...

# ప్రగతి నగర్ లో బెస్ట్ విజన్ కంటిఆసుపత్రి ప్రారంభం...






ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రగతినగర్ లో బెస్ట్ విజన్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అలాగే తెలంగాణ రాష్ట్ర రోడ్డు అలాగే బిల్డింగ్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలిసి పాల్గొన్న టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి,ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి,డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కార్పొరేటర్లు చిట్ల దివాకర్,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేని రైతు రుణమాఫీ అమలు చేయాలి..

## పుప్పాల భాస్కర్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తీరు చూస్తూ ఉంటే తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షాన రైతు రుణమాఫీ చేస్తానని మెదక్ చర్చి సాక్షిగా ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా ప్రమాణం చేసి ఈ రోజున రైతు రుణమాఫీకి మెలిక పెట్టడం విడ్డూరంగా ఉంది.రాష్ట్రంలో దాదాపు 70 లక్షల పైగా ఉన్నటువంటి రైతులకు రుణమాఫీ చేయాల్సింది ఉండగా ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం ఆహార భద్రత కార్డు తప్పనిసరి అని మెలిక పెట్టి కనీసం సగం మంది రైతులకు కూడా రైతు రుణమాఫీ అందకపోవడం, అదేవిధంగా రెన్యువల్ చేసుకున్నటువంటి రుణాలు వర్తించకపోవడం లాంటి షరతులు పెట్టడం సరికాదని తక్షణమే రైతులందరికీ రైతు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ 129 సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డిమాండ్ చేశారు.అటు రైతాంగానికి సాగునీరు అందించకపోగా, రైతుబంధు విషయంలోనూ,రైతుల రుణమాఫీ విషయంలో వ్యవహరిస్తున్నటువంటి తీరు రైతులను నడ్డి విరిచే విధంగా ఉందన్నారు.ప్రభుత్వం రైతులకు అందవలసినటువంటి నిధులను ఆదా చేసుకొని పబ్బం గడిపే ప్రయత్నంలో ఉందన్నారు.గడిచిన 10 సంవత్సరాలలో గత తెలంగాణ ప్రభుత్వం రైతుగానికి కరెంటు,సాగునీరు, తాగునీరు అందించిన ఘనత కేసిఆర్ గారికే దక్కుతుందన్నారు. కనీసం ఇప్పటికైనా రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని అంతేకాకుండా నిరుద్యోగులపై వ్యవహరిస్తున్నటువంటి కఠినమైన తీరును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయికోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
ఆషాడ మాసం బోనాల దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజు ఎల్బీనగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో బోనాల పండుగ ఉత్సవాలకు గాను ప్రభుత్వం నుంచి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని చెక్కులను అందజేశారు,వారితో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గ కార్పొరేటర్లు నాయకులు వివిధ ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.


# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం..


## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..





ప్రజావినికిడి,(నాగోల్):ఆషాఢ మాస బోనాల దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం రోజు ఎల్బీనగర్ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయాల చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేలా పండుగలను నిర్వహించుకోవాలని కార్పొరేటర్ అన్నారు.

# గాంధీభవన్ లో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ...

## పాల్గొన్నకుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి- బ్లాక్ మహిళ అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య రెడ్డి..






ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్) గాంధీభవన్ లో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో జరిగిన బోనాల పండుగ ఉత్సవాలలో వేడుకల్లో భాగంగా మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోల్ల లక్ష్మి తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి- బ్లాక్ మహిళ అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య రెడ్డి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యర్శి షేక్ రఫీయ బేగం,జిల్లా ప్రధానకార్యదర్శి నిర్మల రెడ్డి,జిల్లా కార్యదర్శి జాజాల రమ్య,మేడ్చల్ మల్కాజిగిరి కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్.ఎల్.బి నగర్ నూతన కార్యవర్గం...





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని శంభిపూర్ కార్యాలయంలో మంగళవారం 128 - చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు మాట్లాడుతూ, సంక్షేమ సంఘం సభ్యులు సమిష్టిగా పనిచేసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని,కాలనీ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎల్.బి నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కప్పెరా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు భరత్, మహేష్,కోశాధికారి బాలస్వామి గౌడ్, ఉమాశంకర్,కుమార్, వెంకటేష్,యాదిరెడ్డి, బ్రహ్మం,తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి..





ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):జులై 16,

రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్, మధుబన్ కాలనీ లోని పోచమ్మ టెంపుల్ పరిసర ప్రాంతాలలో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక నిధులతో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు,ప్యాచ్ వర్క్ పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఏమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి,హెచ్ఎం డబ్ల్యూఎస్,ఎస్ బి అధికారులతో,బస్తీ వాసులతో కలసి పనులను పర్యవేక్షించడం జరిగింది.అదే విధంగా మధు బన్ కాలనీ రోడ్డు,ప్యాచ్ వర్క్స్ అలాగే వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలినడకన దేవాలయానికి వచ్చే భక్తులకు,ప్రజలకు, ఇబ్బంది కలగకుండా ఉండాలని చిప్స్, మట్టిని వేయించడం జరిగింది.ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాలు దృష్ట్యా అభివృద్ధి పనులలో ఎక్కడ కూడ పనులను నాణ్యత లోపాలు లేకుండా సకలంలో నిర్ణీత సమయం లో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. శానిటేషన్,స్ట్రీట్ లైట్స్ మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. బోనాల పండుగ దృష్ట్యా ప్రత్యేక చొరవ తీసుకుని పనులను ప్రారంభించి నందుకు, చేయిస్తునందుకు బస్తీ నాయకులు, బస్తీ వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరుగింది. ప్రజలందరు శాంతియుత వాతావరణం బోనాల పండుగ ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవాలని కార్పొరేటర్ ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో,బుచ్చి రెడ్డి, ఎల్వి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,రాజా వర్ధన్ రెడ్డి,ఉత్తం, గోపి,శేఖర్,చందు నాయక్,రమేష్ రెడ్డి, రమణ,మధుసూదన్ రెడ్డి,రమేష్ రెడ్డి,గోపాల్ నాయక్,కుర్మయ్య, చెనమ్మ,పాండు యాదవ్,చిన్న,ఎన్ను శంకర్ రెడ్డి,శేఖర్, మధు సుదన్ రెడ్డి, మధు నాయక్, జిహెచ్ఎంసి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,వర్క్ ఇన్స్పెక్టర్ జియా, వినయ్,లోక్ నాథ్, బస్తీ వాసూలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి..

ప్రజావినికిడి, (ముషీరాబాద్):

డ్రగ్స్,మత్తు పదార్థ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, గాంధీ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం రాజారావు అన్నారు.

"డ్రగ్స్ నిర్మూలిద్దాం – సమాజాన్ని మేలుకొలుపుదాం" ప్రజానాట్యమండలి ఫోటో ఎగ్జిబిషన్లో చిక్కడపల్లి ఏసిపి ఎల్. రమేష్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ సెయింట్ పాయిస్ స్కూల్లో డ్రగ్స్ మత్తు పదార్థాల ప్రమాదాన్ని వివరించే ఫోటో ఎగ్జిబిషను అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. మారన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, పట్నం సంస్థ రాష్ట్ర కార్యదర్శి డిజి నరసింహ రావు, గాంధీ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం. రాజారావు,పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లిండ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ కుమార్,గాంధీ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం.రాజారావు, పట్నం సంస్థ రాష్ట్ర కార్యదర్శి డిజి నరసింహ మాట్లాడుతూ, సమాజంలో యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మారుతున్న పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతూ చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యంగా యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజ హితం కోసం కృషి చేయాలన్నారు.దానికై ప్రతి ఒక్కరికి ప్రత్యేక అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాలు సేవిస్తే ఏ విధమైనటువంటి దుష్ప్రభావాలు కలుగుతాయో యువతకు వివరిస్తూ వాటిని దూరంగా ఉండే విధంగా ప్రోత్సహించడంలో ముఖ్యపాత్ర తల్లిదండ్రులు పోషించాలని కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజంలో ఉన్నత పరువులుగా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్నం సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామేష్ బాబు ప్రజానాట్యమండలి సహాయ కార్యదర్శి కళ్యాణ్,కోశాధికారి ప్రజానాట్యమండలి నాయకులు పి.సునీత, ఎన్.శిరీష,పి.మల్లేష్ మహారాజు,సెయింట్ పాయిస్ స్టాఫ్ సెక్రటరీస్ రీటా,జయంతి, రెజీనా తదితరులు పాల్గొన్నారు.




# డబ్బులు ఎవరికి ఊరికే రావు

**- సీఐ రమణమూర్తి - సైబర్ నేరాల పై అవగాహన**

**- పలు జాగ్రత్తలపై ప్రధాన కూడలిలో సమావేశం**

**- డయాల్ 1930, డయాల్ 100 పై అవగాహన**

**- మత్తు, మాదక ద్రవ్యాలపై సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**

**- స్మార్ట్ ఫోన్ల పట్ల జాగ్రత్తలపై వివరణ**



నర్సంపేట, జులై 16,(జర్నలిస్ట్ వార్త): డబ్బులు ఎవరికీ ఊరికే రావని ఎవరు సైబర్ మోసాల బారిలో పడొద్దని సిఐ రమణమూర్తి అవగాహన సమావేశాన్ని నర్సంపేట ప్రధాన కూడలిలో ఏర్పాటు చేశారు. మంగళవారం సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు వినియోగం పెరగడంతో పాటు అంతే వేగంగా మోసాలు పెరుగుతున్నాయని, వాటిని జాగ్రత్తలు పాటించి అరికట్టవచ్చని అన్నారు. ఏదైనా తెలియని నంబర్ నుండి ఫోన్ చేసినప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని, పూర్తి వివరాలు చెప్పినంత మాత్రాన తెలిసిన వారు కాదని, ఎవరికి వ్యక్తిగత పాస్వర్డ్ లు, ఓటీపీ లు వెల్లడించకూడదని సూచించారు. ఆన్లైన్ ద్వారా డబ్బులు కోల్పోతే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వెంటనే స్పందించి డబ్బులు తిరిగి పొందేందుకు కావలసిన చర్యలు చేపడుతారని పేర్కొన్నారు. రోడ్డుపై వాహనాలు నడుపుతూ, ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డ్రైవర్ సీట్ పక్కన ఎవరిని కూర్చో బెట్టుకోకూడదని ఆటో డ్రైవర్లకు చెప్పారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించి ప్రమాదాలు కొని తెచ్చుకోకూడదన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో పరిమితికి మించి ప్రయాణిస్తే ఇన్స్యూరెన్స్ వర్తించదని చెప్పుకొచ్చారు. ఆటోలలో అధిక శబ్దం వచ్చే స్పీకర్లు ఉండకూడదని, ఉంటే తీసివేయాలని హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని అన్నారు. ఎవరైనా డ్రగ్స్, మత్తు మాదక ద్రవ్యాలు సేవిస్తూ, తరలించినా గమణించిన వారు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని రీహాబిటేషన్ సెంటర్ కి తరలించి, మార్పు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పాదచారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలో కండ్లకు గంతలు కట్టికొని నిరసన...

-మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించి

-అక్షయపాత్ర సంస్థను వెనక్కి తీసుకొని న్యాయం చేయాలి..

- మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు గణేష్...




ప్రజావినికిడి,(శంషాబాద్):జూలై 16, మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలపై రిలే నిరాహార దీక్షలో కండ్లకు గంతలు కట్టికొని రెండోవ రోజు రిలే నిరసన దీక్ష తెలియజేయడం జరిగింది.సిఐటియు ఆధ్వర్యంలో శంషాబాద్ ఎంఈఓ ఆఫీస్ ముందు మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలపై రెండవ రోజు రిలే నిరాహార దీక్ష లో భాగంగా కండ్లకు గంతలు కట్టి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులకు ఐదు నెలల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రైవేట్ సంస్థకు అంటే అక్షయపాత్రకు అప్పగించరాదని మండిపడ్డారు ప్రభుత్వం అక్షయపాత్ర మాటను వెనుక తీసుకునే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.ప్రభుత్వం దిగివచ్చి వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించి. అక్షయపాత్ర సంస్థను వెనక్కి తీసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలంలో వివిధ స్కూళ్లలో వంట చేస్తున్న కార్మికులందరూ పాల్గొన్నారు.

# హీరో రాజ్ తరుణ్ కు నార్సింగి పోలీసులు నోటీసులు జారీ...



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): జులై 16, హీరో రాజ్ తరుణ్ కు నార్సింగి పోలీసులు నోటీసులు జారీ చేశారు.ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదుపై రాజ్ తరుణ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావలసిందిగా తాఖీదులిచ్చారుఈనెల 18 లోపు తమ ఎదుట హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ఎస్ 45 కింద రాజ్ తరుణ్ కు నోటీసులు జారీ చేశారు.హీరో,తాను పదకొండేండ్లుగా ప్రేమించుకుంటున్నామని,అనేకసార్లు శారీరకంగా కలిశామని లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు వదిలించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఓ హీరోయిన్ అయితే ప్రేమాయణం నడుపుతూ,తనను మోసం చేయాలని చూస్తున్నాడని వాపోయింది.రాజ్ తరుణ్ ని వదిలేయాలని లేకపోతే తనను చంపేస్తానంటూ,అతడి సోదరుడు ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నాడని వెల్లడించింది.గతంలో డ్రగ్స్ కేసులో తనను ఇరికించారని, రాజ్ తరుణ్ కోసం తాను 45 రోజులపాటు జైలులో ఉన్నానని తెలిపింది. రాజ్ తరుణ్ విచ్చలవిడిగా డ్రగ్స్ కు అలవాటుపడి అమ్మాయిలతో పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారంటూ 4 పేజీల ఫిర్యాదును నార్సింగి పోలీసులకు అందజేసింది.దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదుచేశారు.ఏ 1 గా రాజ్ తరుణ్,ఏ2 గా మాల్వి మల్హోత్రా, ఏ3గా మయాంక్ మల్హోత్రా ని చేర్చుతూ నార్సింగ్ పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు.ఐపీసీ 420, 493,506 సెక్షన్ల కింద ముగ్గురి పైనా కేసు నమోదు అయ్యింది. ఈ నెల 13న లావణ్య ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే.

# అంబేద్కర్ అభయ హస్తం పథకం 12 లక్షలు అమలు చేయాలని

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకి వినతి

### టిఎస్ఎస్ఓ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీ నివాస్



ప్రజావినికిడి,ం (శంషాబాద్):జులై 16, హైదరాబాద్ దామోదరం సంజీవయ్య భవన్ ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఉపాధి కల్పించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు అర్హులైన నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు అంబేద్కర్ అభయాస్త పథకాన్ని అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ, త్వరలోనే ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఎపిలో ఉచిత బస్సు పథకం ముహూర్తం ఫిక్స్..



ప్రజావినికిడి,జూలై 16:
ఏపీ ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారికంగా వెల్లడించారు. అమరావతిలో ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, ఉచిత బస్సు ప్రయాణ పథకం విధి విధానాలను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు.%ఇది ఇలా ఉండగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే ఉచిత బస్సు పథకంపై కీలక ప్రకటన వెల్లడైంది. దీంతో ఎప్పుడు అమల్లోకి వస్తుందా అని ఎదురుచూస్తున్న మహిళలకు శుభవార్త రానే వచ్చేసింది.
ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉంది. దీంతో ఏపీ అధికారులు ఈ రెండు రాష్ట్రాల్లో పర్యటించి పథకం అమలవుతున్న తీరును పరిశీలించారు. ప్రధానంగా జీరో టికెట్ విధానంపై రెండు రాష్ట్రాల్లో అధ్యయనం చేశారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, రూట్లకు అనుగుణంగా ఈ పథకాన్ని అమలు చేయాలనే అంశంపై అధికారులు ఫోకస్ పెట్టారు. ఇప్పటికే ఓ నివేదిక సిద్ధం చేశారు. ఇక ఉచిత బస్సు ప్రయాణ పథకం వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.

# వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాల్సిందే



ప్రజావినికిడి, జూలై 16:
రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికుల వెరిఫికేషన్ ప్రక్రియను వివిధ రాష్ట్రాలు ఆలస్యం చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి పరిస్థితి చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే తాజాగా కీలక ఆదేశాలు వెలువరించింది.వలస కార్మికుల రేషన్ కార్డుల వెరిఫికేషన్‌ను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించింది. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బతుకుదెరువు కోసం వచ్చిన వలస కార్మికులకు 4 వారాల్లోగా ప్రక్రియను మొత్తం పూర్తి చేసి.. రేషన్ కార్డులు అందించాలని ఆదేశాలు వెలువరించింది. ఒకవేళ రాష్ట్రాలు ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయలేకపోతే ఆయా రాష్ట్రాల కార్యదర్శులకు సమన్లు జారీ చేస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను ఆగస్టు 27వ తేదీకి వాయిదా వేసింది.అయితే, ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ.. ఇప్పటికీ.. దేశంలోని చాలా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు.. వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇప్పటివరకు తెలంగాణ, బిహార్ రాష్ట్రాలు మాత్రమే వలస కార్మికుల రేషన్ కార్డుల జారీ కోసం 100 శాతం వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశాయి.

# నీట్ పేపర్ లీక్ కేసు : కీలక నిందితుడ్ని అరెస్ట్ చేసిన సీబీఐ

**ఎన్టీయే లాకర్ నుంచి నీట్ ప్రశ్నాపత్రాన్ని దొంగిలించిన పంకజ్ కుమార్**
**నేడు పాట్నాలో పంకజ్ కుమార్ ను అదుపులోకి తీసుకున్న సీబీఐ**
**అతడికి సహకరించిన మరో ఇద్దరిని కూడా అరెస్ట్ చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ**



ప్రజావినికిడి, జూలై 16:
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ అంశంపై సీబీఐ దర్యాప్తు వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో కీలక నిందితుడ్ని సీబీఐ నేడు అరెస్ట్ చేసింది. అతడి పేరు పంకజ్ కుమార్ అలియాస్ ఆదిత్య. పంకజ్ కుమార్ 2017 బ్యాచ్ జంషెడ్ పూర్ ఎన్ఐటీ విద్యార్థి. ఝార?ండ్ లోని హజారీ బాగ్ లో ఉన్న ఎన్టీయే (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) లాకర్ నుంచి నీట్ యూజీ ప్రశ్నాపత్రాన్ని అతడు చోరీ చేసినట్టు గుర్తించారు. బొకారో నివాసి అయిన పంకజ్ కుమార్ ను సీబీఐ అధికారులు పాట్నాలో అదుపులోకి తీసుకున్నారు. ప్రశ్నాపత్రం చోరీ చేసేందుకు అతడికి సహకరించిన మరో ఇద్దరిని కూడా సీబీఐ అధికారులు హజారీ బాగ్ లో అరెస్ట్ చేశారు. తాజా అరెస్ట్ లతో కలిపి, నీట్ పేపర్ లీక్ లో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 14కి పెరిగింది.


# జులై 21న అఖిల పక్ష సమావేశం



న్యూఢిల్లీ: ప్రజావినికిడి, జూలై 16:
ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని ఒకరోజు ముందు జులై 21న(సోమవారం) అఖిల పక్ష సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని పక్షాల సభా నాయకులు ఈ సమావేశానికి హాజరుకావాలని ప్రభుత్వం అహ్వానించినట్లు వర్గాలు మంళవారం తెలిపాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన రాహుల్ గాంధీ ఈ అఖిల పక్ష సమావేశానికి హాజరైన పక్షంలో పార్లమెంట్ సమావేశాలకు ముందు జరిగే సాంప్రదాయక సమావేశంలో పాల్గొనడం ఇదే మొదటిసారి అవుతుంది.కాగా..జులై 21వ తేదీని తమ పార్టీ అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నందున అఖిల పక్ష సమావేశానికి తాము హారుకాలేమని టిఎంసి తెలియచేసినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. 1993లో పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో ఉన్న కాలంలో జులై 21న కోల్‌కతాలోని రాష్ట్ర సచివాలయానికి ఊరేగింపుగా వెళుతున్న కాంగ్రెస్ మద్దతుదారులపై పోలీసులు జరిపిన కాల్పులలో 13 మంది మరణించారు.మరణించిన 13 మంది కాంగ్రెస్ మద్దతుదారులకు నివాళిగా జులై 21న సంస్మరణ దినాన్ని టిఎంసి పాటిస్తోంది. ఈ కాల్పులు జరిగిన సమయంలో పశ్చమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. 1998 జనవరి 1న తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సంవత్సరం జులై 21న అమరవీరుల సంస్మరణార్థం ర్యాలీ నిర్వహిస్తోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జులై 22న ప్రారంభమై ఆగస్టు 12న ముగియనున్నాయి. జులై 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

# దోడా జిల్లాలో ఉగ్రవాదుల దాడి

## : నలుగురు జవాన్లు మృతి



శ్రీనగర్:ప్రజావినికిడి,జూలై 16:
జమ్మూ కశ్మీర్‌లో దోడా జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో నలుగురు జవాన్లు అమరులయ్యారు. దెస్సా ప్రాంతంలో గత రాత్రి భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో అధికారితో సహా నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. తీవ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. దెస్సా ప్రాంతంలో తీవ్రవాదులు సంచరిస్తున్నారని సమాచారం రావడంతో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. గత వారం కరువా జిల్లా మాచేడీలో సైనివాహనంపై తీవ్రవాదులు కాల్పులు జరపడంతో ఐదుగురు జవాన్లు మృతి అమరులైన సంగతి తెలిసిందే. జమ్ము కశ్మీర్ గత రెండున్నర సంవత్సరాల నుంచి 40 మంది సైనికులు చనిపోయారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం : వెంకయ్యనాయుడు

**రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై తెలుగులో ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం అభినందించిన వెంకయ్యనాయుడు**



అమరావతి ప్రజావినికిడి,జూలై 16:
తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా, పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని ఎప్పటినుంచో సూచిస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. తాజాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ మార్గదర్శకాలపై తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం అని తెలిపారు.
"ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు... ప్రజలకు సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన సమాచారం ఉండాలని నేను ఎప్పటినుంచో చెబుతున్నాను. ప్రజల సౌలభ్యానికి ప్రాధాన్యతనిస్తూ, తెలుగులో ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు గారికి, ఈ ఉత్తర్వుల రూపకల్పనలో పాలుపంచుకున్న ఇతర అధికారులు, సిబ్బందికి అభినందనలు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక నుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు.

# ప్రేమోన్మాది దాడిలో గాయపడిన గిరిజన కుటుంబానికి కేటీఆర్ అండ



**వరంగల్, జులై 16,**ప్రజావినికిడి,: వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలంలోని 16 చింతల తాండ గ్రామంలో గతవారం రోజుల క్రితం ప్రేమోన్మాది చేతిలో ఓ కుటుంబం హత్యకు గురైన సంగతి తెలిసిందే. మంగళవారం ఆ కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారి హత్య ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటనలో తల్లిదండ్రులను కోల్పోయి, అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలు దీపిక, మదన్ లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. జరిగిన హత్యాయత్నంలో గాయపడిన ఇద్దరు పిల్లల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీపికా, మదన్ ల చదువు బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. హత్యకు గురైన పిల్లల తల్లి సుగుణ బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్త, గ్రామ పంచాయతీలో వార్డు మెంబర్ గా పని చేశారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున కుటుంబాన్ని ఆదుకునేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. అత్యంత విషాదకరమైన ఈ సంఘటనలో తల్లిదండ్రులను కోల్పోవటమే కాదు, దాడికి గురైన పిల్లలు దీర్ఘాకాలం చికిత్స తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయలు వారికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ ఘటనలో నిందితుడు నాగరాజుకు కఠిన శిక్ష పడేలా తగిన చర్యలు తీసుకునేలా డీజీపీకి ఆదేశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# టోల్-ఫ్రీ నేషనల్ యాంటీ నార్కోటిక్స్ హెల్ప్‌లైన్ 1933

అమరావతి ప్రజావినికిడి,జూలై 16:
మొట్టమొదటి జాతీయ టోల్-ఫ్రీ టెలిఫోనిక్ హెల్ప్ లైన్ %- 1933 -% ఒక ఇమెయిల్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ వారంలో ప్రారంభించనున్నారు, ఇది మాదక ద్రవ్యాల నేరాలు , సంబంధిత సమస్యల గురించి ఎన్‌సిబికి చిట్కాలను అందించడానికి ఎవరికైనా వీలు కల్పిస్తుందని అధికారిక వర్గాలు తెలిపాయి. సోమవారం రోజు. జూలై 18న ఇక్కడ జరగనున్న నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ యొక్క ఏడవ అపెక్స్-లెవల్ సమావేశంలో MANAS పేరుతో హెల్ప్‌లైన్ ప్రారంభించబడుతుంది.(నేషనల్ నార్కోటిక్స్ హెల్ప్‌లైన్) కోసం టోల్-ఫ్రీ నంబర్ 1933 ఓ ఈ-మెయిల్‌తో పాటుగా ఉంటుంది ...info.ncb-manas@gov.in వెబ్‌సైట్ -ncbmanas.gov.in లో లాగిన్ చేయడం ద్వారా చిట్కాలను సమర్పించవచ్చు. షా ఈ లింక్‌లను జూన్ 18న ప్రారంభిస్తారు" అని ఒక సీనియర్ అధికారి పిటిఐ వార్తా సంస్థకి తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అమ్మ కోరికను తీరుస్తున్న జాన్వీ కపూర్!



అలనాటి అందాల తార స్వర్గీయ శ్రీదేవి ముద్దుల కూతురైన జాన్వీ కపూర్ పలు బాలీవుడ్ సినిమాలలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే శ్రీదేవికి తన కూతురు హిందీ సినిమాలతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా నటించి పాపులర్ హీరోయిన్ గా ఎదగాలని చాలా కోరకగా ఉండేదట. జాన్వీకపూర్ కూడా ఆ సమయం కోసం వేచి చూసేది. ఎట్టకేలకు తెలుగులో ఎన్టీఆర్ కథానాయ కుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం దేవర సినిమాలో కథానాయకురాలిగా అంగీకరించింది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27 న రిలీజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక రెండో సినిమాగా ఇటీవల రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో నూతన నిర్మాత కిలారు సతీష్ కుమార్ నిర్మించే చిత్రంలో కూడా జాన్వీకపూరే హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమా బృందం ఇటీవలే పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ చిత్రం షూటింగ్ త్వరలోనే పట్టాలెక్కనుంది. ఈ సినిమాలో కన్నడ శివరాజ్ కుమార్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారని అంటున్నారు. దీంతో పాటు విజయ్ సేతుపతి కూడా ఈ చిత్రలో నటిస్తున్నాడని అంటున్నారు. క్రీడా నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు ప్రారంభమయ్యాయి. జాన్వికపూర్ ఈ రెండు సినిమాలతో పాటు మరో సినిమాను కూడా ఒప్పుకుంది. హీరో నాని సరసన ఓ చిత్రంలో నటించడానికి జాన్వీ అంగీరించింది. నాని హీరోగా నటించిన దసరా వంటి మాస్ బ్లాక్‌బాస్టర్ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీకాంత్ ఓదెల ఈ సినిమాకు దర్శకుడు. దసరా చిత్రాన్ని నిర్మించిన సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు జాన్వీ కపూర్ తెలుగులో మూడు సినిమాలలో హీరోయిన్ గా నటించబోతున్నదని తెలుస్తుంది. సో..తను టాలీవుడ్‌లో బిజీ కావాలన్న తన తల్లి శ్రీదేవి కోరిక జాన్వీకపూర్ ఇప్పుడు తీరుస్తుంది.

# రవితేజతో పీపుల్స్ మీడియా నాలుగోసారి




మాస్ మహారాజా రవితేజతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి మంచి సింక్ కుదిరిపోయింది. పక్కా ప్లానింగ్ తో వేగంగా సినిమాలు తీయడంలో ముందున్న ఈ బ్యానర్ తో పని చేసేందుకు పవన్ కళ్యాణ్ లాంటి వాళ్లే అంగీకారం తెలిపినప్పుడు స్పీడ్ కు మారుపేరైన రవితేజ ఆగుతారా.ఇప్పటిదాకా ఈ కాంబోలో మూడు చిత్రాలొచ్చాయి. ధమాకా బ్లాక్ బస్టర్ కాగా ఈగల్ అంచనాలు అందుకోలేకపోయినా ప్రయత్న పరంగా ప్రశంసలు దక్కించుకుంది. బాలీవుడ్ రైడ్ రీమేక్ మిస్టర్ బచ్చన్ నిర్మాణంలో ఉండగానే బజ్ తెచ్చుకుంది. ఇప్పుడు ముచ్చటగా నాలుగోసారి శ్రీకారం చుట్టబోతున్నారని టాక్.దర్శకుడు బాబీతో ఒక ప్రాజెక్టు సెట్ చేసే పనిలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఉన్నట్టు సమాచారం. ఇతన్ని ఇండస్ట్రీకి పవర్ ద్వారా దర్శకుడిగా పరిచయం చేసింది రవితేజనే. అది సూపర్ హిట్ కావడంతోనే వెంకీ మామ లాంటి మల్టీస్టారర్లు వెతుక్కుంటూ వచ్చాయి. వాల్తేరు వీరయ్యలో హీరో చిరంజీవే అయినా తనకిచ్చిన పాత్ర ప్రాధాన్యం, బాబీతో వ్యక్తిగతంగా ఉన్న బాండింగ్ వల్ల రవితేజ అందులో స్పెషల్ క్యారెక్టర్ చేశాడు. ఆ సమయంలో ఇద్దరూ ఒక కథ అనుకోవడం, నచ్చడం జరిగిపోయాయట. బాలయ్య 109లో బిజీగా ఉన్న బాబీ డిసెంబర్ లోగా దాని ఫస్ట్ కాపీ సిద్ధం చేసి ఫ్రీ అవుతాడు. ప్రజల మనిషి టైటిల్ కూడా ప్రచారంలోకి వచ్చింది. ఈ లెక్కన ఏదో పవర్ ఫుల్ పొలిటికల్ ఎంటర్ టైనర్ బాబీ సిద్ధం చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇదే పేరుతో గతంలో సూపర్ స్టార్ కృష్ణ భార్య విజయనిర్మల డైరెక్షన్లో ఒక సినిమా చేశారు. తర్వాత ఎవరూ వాడుకోలేదు. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ టాక్ అయితే ఉంది. మాస్ రాజాని మంచి ఎలివేషన్లతో చూపించడం మీద ప్రత్యేక శ్రద్ధ చూపించే బాబీ ఈసారి కూడా అదే మేజిక్ రిపీట్ చేస్తాదని అభిమానుల నమ్మకం.

# యూత్ హీరో ప్యాన్ ఇండియా లాజిక్ బాగుంది



కుర్ర హీరో కిరణ్ అబ్బవరం ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టాల్సిన ఒత్తిడిలో ‘క’ అనే వెరైటీ టైటిల్ తో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. నిజానికి దీని కన్నా ముందు దిల్ రుబా విడుదల కావాల్సి ఉంది.కానీ వరసగా మీటర్, రూల్స్ రంజన్ వేసిన దెబ్బ వల్ల లవ్ ఎంటర్ టైనర్ తో కాకుండా డిఫరెంట్ జానర్ తో వస్తే ప్రేక్షకులు కొత్తగా ఫీలవుతారని భావించి ‘క’ను ముందుకు జరిపాడు. ఇందులో తను హీరో మాత్రమే కాదు నిర్మాతల్లో ఒకడు. బడ్జెట్ భారీగా ఖర్చు పెట్టారు. కెరీర్ లో మొదటిసారి అన్ని ప్రధాన భాషల్లో రిలీజ్ కాబోతున్న మూవీగా ‘క’ కిరణ్ అబ్బవరంకు ప్రత్యేకంగా నిలుస్తోంది.ఇంకా హీరోగా పూర్తి స్థాయిలో సెటిల్ కాకుండానే ప్యాన్ ఇండియా ప్రయత్నాలు ఏంటనే సందేహం రావడం సహజం. దానికి సంబందించిన ప్రశ్న కిరణ్ అబ్బవరంకు ఎదురయ్యింది. దానికి తగ్గ క్లారిటీతోనే ఉన్నాడు యూత్ హీరో. మంజుమ్మల్ బాయ్స్, కాంతారలు వచ్చినప్పుడు వాటిలో హీరో ఎవరని ప్రేక్షకులు చూడలేదని, కేవలం కంటెంట్ నచ్చడం వల్లే బ్లాక్ బస్టర్ అయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. ఈ లాజిక్ నిజమే. ఎందుకంటే బలగంలో స్టార్లున్నారని జనం ఎగబడి చూడలేదు కదా. ఇప్పుడిప్పుడే మార్కెట్ పెంచుకుంటున్న సిద్దు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ తో వంద కోట్లు సాధించాడు కదా. సో సినిమాలో దమ్ముంటే జనం చూస్తారనే నమ్మకం కుర్రాడిది. ఎస్ఆర్ కళ్యాణ మండపంతో ప్రూవ్ అయ్యింది అదే.



# ఒరిజినల్ ఏజెంట్ మోక్షం ఎప్పుడో

అఖిల్ కెరీర్ లోనే ఏజెంట్ అతి పెద్ద డిజాస్టర్ అవ్వొచ్చుగాక. కానీ థియేటర్లలో చూడని వాళ్ళు ఎందరో ఉంటారు. బాలేకపోయినా పర్లేదు ఓసారి టీవీ లేదా మొబైల్ లో చూద్దామని ఎదురు చూస్తున్న వాళ్ళ సంఖ్య లక్షల్లో లేదా కోట్లలో ఉంటుంది.అయినా సరే ఈ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటిదాకా ఓటిటి స్ట్రీమింగ్ కి నోచుకోలేదు. ఇంకోవైపు దీని హిందీ డబ్బింగ్ వెర్షన్ ని గోల్డ్ మైన్స్ టీవీ ఛానల్ ఈ నెల 28 ప్రసారం చేయబోతున్నట్టు యాడ్స్ తో హోరెత్తిస్తోంది. ఇది చూసిన అఖిల్ అభిమానులు అనువాదం తప్ప ఒరిజినల్ చూస్ ఛాన్స్ లేదాని బాధపడుతున్నారు. కానీ ఇది ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు.నిర్మాత అనిల్ సుంకర ఏజెంట్ తెలుగు హక్కులను సోని లివ్ కి ఇచ్చారు. అగ్రిమెంట్ కూడా అయ్యింది. తర్వాత బయట డిస్ట్రిబ్యూటర్ తో ఫైనాన్స్ కి సంబంధించిన ఏదో వివాదం వల్ల బ్రేక్ పడింది. తర్వాత ఆ కేసు ముందుకు వెళ్లిన దాఖలాలు కూడా కనిపించలేదు. సరే సద్దుమణిగిందేమో అనుకుంటే ఎదురు చూసే కొద్దీ ఆలస్యమవుతూనే ఉంది కానీ ఏజెంట్ బుల్లితెర దర్శనం జరగలేదు. పోనీ శాటిలైట్ ఛానల్స్ లో వచ్చినా చూద్దామంటే ఆ అదృష్టమూ లేదు. ఇటీవలే సోషల్ మీడియాలో ప్రచారం జరిగినట్టు తెలుగు ఏజెంట్ అతి త్వరలో ఓటిటిలో రావొచ్చనే వార్త ఇప్పటికైతే నిజం కాదు. ఆర్ఆర్ఆర్ లాంటి ప్యాన్ ఇండియా మూవీస్ నుంచి చిన్న సినిమాల వరకు మహా అయితే యాభై రోజుల్లోపే ఓటిటిలో వచ్చేస్తున్న ట్రెండ్ లో ఏజెంట్ ఏడాదికి పైగానే వెయిటింగ్ లో ఉండటం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇప్పటికైనా సోని లివ్ సమస్య ఏదైనా ఉంటే త్వరగా పరిష్కరించుకుని తమ హీరోని హెచ్డిలో చూపించమని ఫ్యాన్స్ కోరుతున్నారు.

# డబుల్ ఇస్మార్ట్ చాలా హాట్ గురూ



సరిగ్గా ఇంకో నెలలో విడుదల కాబోతున్న డబుల్ ఇస్మార్ట్ చేతిలో ఉన్న టైంకు తగ్గట్టు ప్రమోషన్ల స్పీడ్ పెంచింది. వాయిదా పడితే ఆ డేట్ ని తీసుకుందామని ఎదురు చూస్తున్న రెండు మూడు మీడియం బడ్జెట్ సినిమాలు తప్పుకునే సూచనలు పుష్కలంగా ఉన్నాయి.దర్శకుడు పూరి జగన్నాథ్ హీరో రామ్ కలయికలో వచ్చిన బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ రీమేక్ కావడంతో అభిమానుల అంచనాలు పీక్స్ లో ఉన్నాయి.
ది వారియర్, స్కంద ఫలితాలు తీవ్రంగా నిరాశ పరిచాక తన మార్కెట్ తిరిగి బలంగా నిలబెట్టేది డబుల్ ఇస్మార్టేననే నమ్మకంతో రామ్ ఉన్నాడు. లైగర్ తర్వాత పూరిది ఇదే పరిస్థితి. ఇదిలా ఉండగా డబుల్ ఇస్మార్ట్ వరల్డ్ వైడ్ థియేట్రికల్ హక్కులు సుమారు 60 కోట్లకు డీల్ చేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఇందులో 6 కోట్లు రిటర్నబుల్ అడ్వాన్స్ గా ఉంటుంది. అంటే రికవరీ కావాలంటే ఖచ్చితంగా గ్రాస్ వంద కోట్లు దాటేయాలి. సంక్రాంతి విజేత హనుమాన్ నిర్మించిన ప్రైమ్ షో ఎంటర్ టైన్మెంట్ సంస్థ ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు వినికిడి. మొత్తం రికవరీ అయ్యాక ఇరవై శాతం కమీషన్ తీసుకునేలా మాట్లాడుకున్నారట. ఇది అధికారిక సమాచారం కాకపోయినా ట్రేడ్ వర్గాల్లో బలంగా తిరుగుతోంది. ఫ్లాప్ హీరో డైరెక్టర్ కాంబోకి ఇంత మొత్తమంటే ఇది ఇస్మార్ట్ శంకర్ ప్రభావమే. ఇంకొంచెం ప్యాచ్ వర్క్ పెండింగ్ ఉన్న ఈ మాస్ ఎంటర్ టైనర్ లో కావ్య థాపర్ హీరోయిన్ గా నటిస్తుండగా సంజయ్ దత్ విలన్ అవతారం ఎత్తాడు. మొదటి భాగానికి మించిన కమర్షియల్ అంశాలు ఇందులో ఉంటాయని ఆల్రెడీ వదిలిన రెండు పాటల కంటెంట్ తో అర్థమైపోయింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613